15

# క్రీస్తు మరణం

## మత్తయి 27:50; మార్కు 15:37; లూకా 23:46; యోహాను 19:30

*"అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేకవేసి – తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను. ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను" (లూకా 23:46).*

ఇతర మతములలో లేనిది మరియు కలిగియుండనిది, క్రైస్తవ్యము కలిగియున్నది ఏమిటి? యేసు క్రీస్తు మరియు ఆయన సిలువయే! మన పాపముల కొరకు యేసు బలియాగంనుండి కాకుండా దేవుడు మనలను రక్షించలేడు మరియు రక్షించడు. క్రీస్తునందు జీవించు వారికి న్యాయ తీర్పు పరిష్కరించబడియున్నది. రక్షణకు వెలుపల ఉన్నవారికి, న్యాయ తీర్పు రావలసియున్నది.

కొంత మంది, "చవకయైన కృప" గూర్చి మాట్లాడుదురు, కాని "చవకయైన కృప" ఎక్కడా లేదు. కృప మరచిపోదు లేదా దేవుని యొక్క కోపమును రద్దుచేయదు. పాపము యొక్క మూల్యంను, జరిమానాను, మరియు దండనను కృప చేర్చుకొనును. ప్రతి పాపి మరియు ప్రతి పాపము శిక్షించబడును – క్రీస్తునందు లేక నరకమందు. దేవునివన్నీ క్రీస్తునందున్నవి; క్రీస్తునకు వెలుపల ఆత్మసంబంధమైన ఎలాంటి ఆశీర్వాదములు కనుగొనలేము (ఎఫెసీయులకు 1:3).

### యేసు చనిపోయెను

దేవుడు, దేవుడైయుండి, మరణించడు – అయినప్పటికి యేసు చనిపోయాడు! ఆయన మరణమును గూర్చి, *ఆయన* మరణించాడని మరియు *ఎందుకు* చనిపోయాడని (మన పాపముల కొరకు) మనము తెలుసుకోవాలి. ఆయన *ఎలా* చనిపోయాడనే విషయము మీదే తరచుగా దృష్టి ఉంచడం జరుగుతుంది.

ఎంతో తొందరగా యేసు చనిపోయాడన్న విషయంపై పిలాతు ఆశ్చర్యపడ్డాడని మనకు తెలుసు (మార్కు 15:44). ఇంకా, ఆయన చనిపోయాడని అతను అనుమానించలేదు. యేసుతో కూడ సిలువ వేయబడిన ఇద్దరు త్వరగా చనిపోవుటకు వారి కాళ్ళు విరగగొట్టబడ్డాయి (యోహాను 19:31–34). ఈ వివరములను చేర్చుటకు పరిశుద్ధాత్ముడు సువార్త రచయితలను ప్రేరేపించినప్పటికీ, బహుశ ఆయన మనము ముఖ్యముగా తెలుసుకోవలసిన విషయమని ఆలోచించి ఉంటాడు. యేసు నిజముగా

చనిపోయాడని మనము ఖచ్చితముగా తెలుసుకోవాలని ఆయన కోరుకొనుచున్నాడు.

ఊపిరాడకపోవడంవలన యేసు చనిపోయాడని కొందరు అనుకొందురు. ఆయన నిద్రలేకుండా, ఆహారము లేకుండా ఉన్నాడు, మరియు యూదుల చేత మరియు రోమీయులచేతను క్రూరంగా విచారించబడ్డాడు. ఈ విచారణల సమయములో యేసు 2.6 మైళ్ళ దూరము నడిచాడని ఒక పండితుడు చెప్పి ముగించాడు. కఠినమైన కొరడా దెబ్బలు మరచిపోవద్దు. పూర్తిగా నీరసించిపోయాడు, యేసు తన సిలువను మోయలేకున్నాడు.

గుండె ఆగిపోవడం వలన యేసు చనిపోయాడని మరి కొందరు అనుకొందురు. శరీరకంగా ఆయన సన్నబడి పోయాడు మరియు మనోభావములన్ని ఎండిపోయినవి. తన మీద కుమ్మరింపబడుచున్న దేవుని యొక్క పరిశుద్ధ కోపమును యేసు పొందుచూ ఉన్నాడు. ఒక అపొస్తలుడు ఆయనను అప్పగించాడు, మరొక అపొస్తులుడు ఆయనను ఎరుగనన్నాడు, మరియు మిగిలిన అపొస్తలులు, యోహాను తప్ప, ఆయనను పూర్తిగా విడిచిపెట్టారు. మనుష్య రీతిగా మాట్లాడితే, యేసు ఒంటరివాడుగా విడువబడ్డాడు. "ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను; ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు" (యోహాను 1:11).

గుండె పగిలి పోవుటవలన యేసు చనిపోయాడని ఇంకొందరు అనుకొందురు. త్వరగా చనిపోవడం అనేది చివరగా జరిగిన ఆకస్మిక మరణమును సూచిస్తున్నది.

కొంత మంది మనుష్యులు కూడా యేసుకంటే నీచముగా చూడబడినారు. గుండె పగిలి ఆయన చనిపోయినా లేదా గుండె కవాటము అగిపోవుటవలన అయినా, ముఖ్యమైన సత్యమేమంటే *ఆయన* చనిపోయాడు, ఆయన *ఎలా* చనిపోయాడనేది కాదు. నేరస్తుడు ఖచ్చితముగా మరణమగునంతవరకు రోమా సైనిక బటులు విడిచి పెట్టరు. వాస్తవంగా, యేసు చనిపోయాడు!

## యేసు నాకొరకు చనిపోయాడు

యేసు మనకొరకు జీవించాడని గాని లేదా మనకొరకు పనిచేసాడని గాని బైబిలు ఎప్పుడు చెప్పడం లేదు, కాని యేసు మనకొరకు చనిపోయాడని బైబిలు బలమైన ఆధారాలతో మనకు ప్రకటిస్తుంది (యెషయా 53:5). సిలువ పాప సమస్యకు దేవుని జవాబును అనుగ్రహిస్తుంది.

యేసు చనిపోయాడని ఖచ్చితంగా పిలాతు తెలుసుకొనునంత వరకు శరీరమును సమాధి చేయుటకు విడిచిపెట్టలేదు (మార్కు 15:44-47). యేసు చనిపోయి ఉంటాడని అతను అనుమానించలేదు. యేసు యొక్క మరణము చరిత్రాత్మకమైనది (వాస్తవమైన ప్రకటన). యేసు యొక్క మరణము నాకు వ్యక్తిగతమైనది (రక్షణార్థమైనది). యేసు చనిపోయాడని నమ్ముటయే చాలదు; యేసు నాకొరకు చనిపోయాడని ఖచ్చితముగా నమ్మాలి! యేసు ఆ సిలువ మీద చేసినదంతయు, ఆయన నా కొరకే చేసాడు! దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడు మరియు నన్ను కోరుకొంటున్నాడు (యోహాను 3:16)! కీర్తించు. ... కొనియాడు. ... "నాకు ఒక రక్షకుడున్నాడని!"

దీనిని గుర్తించుకొనుము: నీకు నీవు రోజు సువార్త ప్రకటించుకో. నిన్ను రక్షించుటకు సిలువ అవసరమైనది; నిన్ను రక్షణలో ఉంచుటకు అది సిలువను మోసినది. కృప యొక్క సార్వభౌమత్వాన్ని దీర్ఘంగా ఆలోచించుము.

కృపను నీవు సంపాదించలేవు – అది ఒక బహుమానము.
కృపను నీవు కొనలేవు – అది అమ్మబడదు.
కృపకు నీవు విలువ కట్టలేవు – అది వెలకట్టలేనిది.
కృపను నీవు తిరిగి చెల్లించలేవు – అది ఎలాంటి ఋణంనుంచదు.
కృప అన్నిటిని మార్చివేయును – అది రక్షణను తెచ్చును!

యేసు నా పాపములకొరకు చనిపోయాడు (1 కొరింథీయులకు 15:1–4)! ఒక చిన్న బాలిక సిలువను గూర్చిన ఒక పాఠమును విన్నది. ఆమె బోధకునితో, "ప్రపంచములో దేనికంటెను ఆయనను నీవు ప్రేమించాలి, ఎందుకంటే నీకొరకు ఆయన సమస్తమును చేసాడు" అని చెప్పింది. నిజమే, మనము ప్రేమిస్తున్నాము!

వెలకట్టలేని ప్రేమ, నిబంధనలు లేనిదికాదు; పాపులు "దూర దేశము" (లూకా 15; KJV) లోనే నిలిచియుండి రక్షింపబడరు. రక్షణ క్రియలవలన కలిగినది కాదు, అయినను క్రైస్తవుని ప్రేమ సత్క్రియలలో వ్యక్తపరచబడును (ఎఫెసీయులకు 2:8–10). యథార్థమైన ప్రేమ ఆజ్ఞాపించును; దాని నిబంధనలు పిల్లవానికి కాదు. క్రైస్తవ్యము ఒక బహుమానం, బేరమాడేది కాదు. అది యేసు జీవితమును తీసుకొన్నది; మనకు కూడ తగులుబడి ఉంది. కృప ఒక బుడ్డిలో ఉంచబడిన పురాణ సంబంధమైన ఒక దయ్యం కాదు; కృప ఒక సిలువ. శిష్యత్వము అనేది పెద్ద మొత్తము వెల చెల్లించుటలోనుండి వచ్చును – నీ జీవితము. సిలువ మీద ఉన్న యేసు యొక్క ఆలోచనలు ఆయన కొరకు కాదు, మరియు స్వార్థరహితమైన ఈ మాదిరిని మనము అనుసరించవలయును.

యేసును ఎవరు సిలువ వేశారు? నేను వేశాను! మేకులతో యేసును సిలువకు కొట్టినది ఎవరు? నేను కొట్టాను! దానికి కారణంగా మనము ఏమి చేసామో అని అవగాహన తీసుకోనంత వరకు క్రీస్తు మనకొరకు ఏమి చేసాడనేది అర్థము కాదు! పాపమనేది ఆత్మ సంబంధమైన తిరుగుబాటు. అది అతి క్రూరమైనది మరియు దేవునినుండి మనలను వేరుచేయునది (యెషయా 59:1–3). మనకొరకు మనము ఏమి చేసుకొనలేమో దానిని క్రీస్తు మనకొరకు చేసాడు. క్రీస్తుకు వేరుగా, మన పాపములోనే చనిపోవుదుము. క్రీస్తును హత్యచేయుట గూర్చి తన శ్రోతలను పేతురు నిందించాడు (అపొస్తలుల కార్యములు 2:22–36). భౌతికంగా దానిని చేసారు; మనము దానిని ఆత్మీయంగా చేసాము. కృప యొక్క మహిమను అంగీకరించుటకు పాపము యొక్క లోతును మనము అవగాహన చేసుకోవలెను. క్రీస్తులోనికి ప్రజలు మార్చబడక పోయినట్లయితే, వారు క్రైస్తవ్యమును ప్రయత్నించి మరియు మేము ఓడి పోయామని వారు అనుకొందురు; నిజానికి, వారు ఎప్పుడూ దానిని ప్రయత్నించి ఉండరు. నీ కొరకు మరియు నీ పిల్లల కొరకు ఒక భవిష్యత్తు నిచ్చుటకు, వారికి సిలువను సమర్పించుము. సృష్టి నిర్మాణమును, మన ప్రస్తుత జీవితమును, మరియు

మన భవిష్యత్తును గూర్చి సిలువ కార్యక్రమము వివరించుచున్నది. మనలను మనము ఖచ్చితముగా యిలాగు గుర్తుచేసుకొనవలెను, "నావలననే అది జరుగవలసియుండినది."

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*